బస్సుల కోసం విద్యార్థుల ఆందోళన



ముస్తాబాద్: బస్సులు ఆపడం లేదని మండలంలోని నామాపూర్ మోడల్ స్కూల్ విద్యార్థులు సోమవారం ఆందోళన చేపట్టారు. స్పెషల్ క్లాసులకు హాజరై, రాత్రివేళ ఇంటికి వెళ్తున్నామని పేర్కొన్నారు. రెండునెలలుగా బస్సులు ఆపిన డ్రైవర్లు ప్రస్తుతం ఆపకుండా వెళ్లిపోతున్నారని, దీంతో చీకటిపూట ఇబ్బందులు పడుతూ, రాత్రి 10 గంటల వరకు ఇళ్లకు చేరుకుంటున్నామని వాపోయారు. విషయం తెలుసుకున్న ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి రాకేశ్ విద్యార్థులకు మద్దతు పలికారు. ఆర్టీసీ అధికారులు ముఖ్యంగా సిద్దిపేట డిపో అధికారులు స్పందించి మోడల్‌స్కూల్ స్టాప్ వద్ద బస్సులు ఆపేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

క్లుప్తంగా

జిల్లా అంతటా అకాల వర్షాలు

సిరిసిల్ల: జిల్లా అంతటా అల్పపీడన ప్రభావంతో ఆదివారం రాత్రి అకాల వర్షాలు కురిశాయి. బోయినపల్లి మండలంలో అత్యధికంగా 25.7 మిల్లీమీటర్ల వర్షం పడగా.. రుద్రంగిలో 1.8, చందుర్తిలో 3.1, వేములవాడ రూరల్‌లో 2.3, సిరిసిల్లలో 19.8, వేములవాడలో 15.3, కోనరావుపేటలో 14.0, వీర్నపల్లిలో 18.5, ఎల్లారెడ్డిపేటలో 14.8, గంభీరావుపేటలో 0.4, ముస్తాబాద్‌లో 6.6, తంగళ్లపల్లిలో 10.8, ఇల్లంతకుంటలో 13.4 మిల్లీమీటర్ల వర్షం పడింది. అకాల వర్షంతో ఆరబెట్టిన వడ్లు తడిసిపోయాయి. సిరిసిల్ల పట్టణంలోని పాతబస్టాండు, సంజీవయ్యనగర్ వీధి, నేతన్నచౌక్ ప్రాంతాలు వరద నీటితో నిండిపోయాయి.

ఆవిర్భావ దినోత్సవానికి రండి



సమావేశంలో సీనియర్ సిటిజన్లు

సిరిసిల్లకల్చరల్: హైదరాబాద్ రవీంద్రభారతిలో ఈ నెల 11న జరిగే సీనియర్ సిటిజన్ల సంఘం ఆవిర్భావ దినోత్సవానికి జిల్లాలోని సీనియర్ సిటిజన్లు తరలిరావాలని ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చేపూరి బుచ్చయ్య, డాక్టర్ జనపాల శంకరయ్య కోరారు. సోమవారం వస్త్ర, వ్యాపార సంఘం భవనంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. నూతన డైరీ, పిలుపు పత్రిక ఆవిష్కరణతో పాటు సీనియర్ సిటిజన్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కతో పాటు ఎమ్మెల్సీ కోదండరామ్‌ల దృష్టికి తీసుకువెళ్లేలా కార్యక్రమానికి రూపకల్పన చేసినట్లు పేర్కొన్నారు. సమావేశంలో సంఘం ప్రతినిధులు శ్రీగాద మైసయ్య, ఏనుగుల ఎల్లయ్య, కోడం నారాయణ, దొంత దేవదాస్, కొక్కుల రాజేశం, గజ్జెల్లి రాంచంద్రం, గుర్రం భూంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె నోటీస్



ఎంఈవోకు సమ్మె నోటీసు ఇస్తున్న ఉద్యోగులు

ఇల్లంతకుంట: తమ సమస్యల పరిష్కారం కోసం మంగళవారం నుంచి నిరవధిక సమ్మెలో పాల్గొననున్నట్లు మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు పేర్కొన్నారు. సోమవారం ఎంఈవో శ్రీనివాస్‌గౌడ్‌కు సమ్మె నోటీసు అందజేశారు. కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ శిరీష, మండల రిసోర్స్ సెంటర్ సిబ్బంది మల్లేశం, నరసయ్య, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడికి సన్మానం



శేఖర్‌ను సన్మానిస్తున్న నాయకులు

తంగళ్లపల్లి: సిరిసిల్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా 1500 ఓట్ల మెజార్టీతో రెండోసారి గెలుపొందిన చుక్క శేఖర్‌ను సోమవారం యూత్ కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో గజమాలతో సత్కరించారు. మునిగెల రాజు, ఎగుర్ల ప్రశాంత్, భరత్‌గౌడ్, ఎండీ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై ప్రదర్శన



ప్రదర్శన ఇస్తున్న కళాకారులు

సిరిసిల్లటౌన్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు కళాప్రదర్శన నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని లేబర్ అడ్డాపై సోమవారం ఆటపాటలతో ఆకట్టుకున్నారు. టీం లీడర్ ఎడమల శ్రీధర్‌రెడ్డి, శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, గుగ్గిళ్ల పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

గైడ్ టీచర్‌కు సన్మానం



గైడ్ టీచర్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

గంభీరావుపేట: ఇటీవల వేములవాడలో నిర్వహించిన జిల్లాస్థాయి ఇన్‌స్పైర్ పోటీల్లో మండలంలోని దమ్మన్నపేట జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన మాలోత్ సుప్రియ, విశాల్ ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. వీరు రూపొందించిన సైన్స్ ప్రాజెక్టులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాయి. ఈ సందర్భంగా గైడ్ టీచర్ తాడూరి సంపత్‌కుమార్, విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. హెచ్‌ఎం వెంకటేశ్వర్‌రావు, బోయన్నగారి నారాయణ, కొమురయ్య, రాజు, నారాయణ , కవిత, విజయశ్రీ, పాల్గొన్నారు.

సోనియాగాంధీ వల్లే తెలంగాణ సాకారం

సిరిసిల్లటౌన్/వేములవాడ: టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ ఆదేశాల మేరకు సిరిసిల్ల కోర్టు ఆవరణలో డీసీసీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో సోమవారం సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర కన్వీనర్ బుర్ర రవితేజగౌడ్ హాజరై మాట్లాడారు. సోనియా గాంధీ వల్లే తెలంగాణ రాష్ట్ర కల సాకారం అయ్యిందన్నారు. చైర్మన్ ఇరుకుల అశ్విన్, వైస్‌చైర్మన్ వెంకట్‌రెడ్డి, తిప్పవరం అనిల్, వివేక్, గొడిశెల భగవాన్, కరుణాకర్, అన్సర్ అలీ, బొద్దుల రాజేశ్, కిషోర్, యమున, అంజూష తదితరులు పాల్గొన్నారు. వేములవాడ కోర్టు గేటు వద్ద నిర్వహించిన వేడుకల్లో కాంగ్రెస్ లీగల్‌సెల్ రాష్ట్ర కోకన్వీనర్ నాయిమా నాసారి, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి



కేక్ కట్ చేస్తున్న న్యాయవాదులు

అవధూత రజినీకాంత్, మాజీ అధ్యక్షుడు వేముల సుధాకర్, సీనియర్ న్యాయవాదులు రాజూరి రమేశ్, మహేశ్, బొడ్డు ప్రశాంత్, గొంటి శంకర్, నాగుల సంపత్, జెట్టి శేఖర్, మహేశ్, అన్నపూర్ణ, సుజాత, పద్మ, మమత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ విజయ్ దివస్



తంగళ్లపల్లి: తెలంగాణ విజయ్ దివస్‌లో నాయకులు



కోనరావుపేట: వేడుకల్లో నాయకులు

ఎల్లారెడ్డిపేట/తంగళ్లపల్లి/వీర్నపల్లి/ఇల్లంతకుంట/కోనరావుపేట/ముస్తాబాద్/గంభీరావుపేట/వేములవాడఅర్బన్: ప్రత్యేక తెలంగాణ ప్రకటించిన విజయ్ దివస్‌ను సోమవారం ఎల్లారెడ్డిపేట మండలంలో బీఆర్‌ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. తెలంగాణతల్లి చిత్రపటానికి, అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. మాజీ జెడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, విండో చైర్మన్ కృష్ణారెడ్డి, సెస్ డైరెక్టర్ కృష్ణహరి, సుభాష్ పాల్గొన్నారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న ఆధ్వర్యంలో తెలంగాణ విజయ్ దివస్ నిర్వహించారు. మాజీ ఎంపీపీ పడిగెల మానస, నాయకులు పాల్గొన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలో అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి, తెలంగాణ తల్లి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. చాంద్‌పాషా, మాడుగుల మల్లేశం, నాయకులు పాల్గొన్నారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో అధ్యక్షుడు పల్లె నరసింహారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. మాజీ సర్పంచులు పాల్గొన్నారు. కోనరావుపేట మండలకేంద్రంలో అధ్యక్షుడు మల్యాల దేవయ్య ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి, అంబేద్కర్ విగ్రహాలకు క్షీరాభిషేకం చేసి పూలమాలలతో అలంకరించారు. విండో చైర్మన్లు సంకినేని రామ్మోహన్‌రావు, బండ నర్సయ్య, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, నాయకులు పాల్గొన్నారు. ముస్తాబాద్‌లో బీఆర్‌ఎస్ నాయకులు తెలంగాణ తల్లి, అంబేద్కర్ విగ్రహలకు క్షీరాభిషేకం చేశారు. మండల అధ్యక్షుడు సురేందర్‌రావు, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, పట్టణాధ్యక్షుడు నర్సింహారెడ్డి, నాయకులు పాల్గొన్నారు. గంభీరావుపేటలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్‌ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు వెంకటస్వామిగౌడ్, వెంకటియాదవ్, నాయకులు పాల్గొన్నారు. వేములవాడ మండలం సంకెపల్లిలో తెలంగాణ తల్లి, అంబేద్కర్ విగ్రహాలకు క్షీరాభిషేకం చేశారు. సెస్ డైరెక్టర్ రేగులపాటి హరిచరణ్‌రావు, మాజీ జెడ్పీటీసీ మ్యాకల రవి, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకులు తీరు మార్చుకోవాలి

సిరిసిల్లటౌన్: సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సరికాదని కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షుడు అన్నల్‌దాస్ భాను అన్నారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. గతంలో బీఆర్‌ఎస్ నాయకులు కొన్ని ఘటనల్లో పట్టుబడి వార్తల పేపర్ క్లిప్పింగులతో ఎవరి పేర్లు పెట్టకుండా పోస్ట్ చేస్తే బీఆర్‌ఎస్ పట్టణ ముఖ్య నాయకుడు అతిగా స్పందించి దుర్భాషలాడాడని ఆరోపించారు. తనపై కేసు పెడ్తామన్నారని, చట్టంపై తనకు నమ్మకం ఉందని, తాను పోస్ట్ చేసిన దానిని డిలీట్ చేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా తన ఇంటిపైకి ముగ్గురు వ్యక్తులను పంపి బెదిరించాడని ఆరోపించారు. తనకు బీఆర్‌ఎస్ నేతలతో ప్రాణభయం ఉన్నందున తన ఇంటికి వచ్చి బెదిరింపులకు పాల్పడిన వ్యక్తులపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సమావేశంలో కత్తెర దేవదాస్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అన్నల్‌దాస్ భాను

కాంగ్రెస్ నాయకుల సంబరాలు

వేములవాడరూరల్/కోనరావుపేట/వేములవాడఅర్బన్: మాజీ ఎమ్మెల్యే రమేశ్‌బాబుపై ఆది శ్రీనివాస్ వేసిన కేసు నెగ్గడంతో సోమవారం కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. కోనరావుపేటలో నిర్వహించిన సంబరాల్లో కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్‌పాషా, మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, నాయకులు పాల్గొన్నారు. వేములవాడ మున్సిపల్ పరిధి తిప్పాపూర్ తెలంగాణ చౌక్ వద్ద జరిగిన వేడుకల్లో పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేశ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేశ్, చిలుక రమేశ్ తదితరులు ఉన్నారు.

క్లుప్తంగా..

మిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం

ఇల్లంతకుంట: మండలంలోని తాళ్లపల్లి గ్రామానికి చెందిన నూనె ప్రసాద్ రేపాక జిల్లా పరిషత్ పాఠశాలలో 2003-04 సంవత్సరంలో 10వ తరగతి చదివాడు. ఇటీవల గుండెవ్యాధితో మృతిచెందగా, పదో తరగతి స్నేహితులు సోమవారం బాధిత కుటుంబానికి రూ.36 వేలు ఆర్థికసాయం చేశారు.

ఫుడ్ ఫెస్టివల్

వేములవాడఅర్బన్: పట్టణంలోని ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఎంఈవో బన్నాజీ హాజరై పిల్లలు తీసుకువచ్చిన వంటకాలు రుచి చూసి పోషకాహార విలువల గురించి వివరించారు.

పరామర్శ

వేములవాడరూరల్: వేములవాడ మండలం లింగంపెల్లి గ్రామంలో ఇటీవల మరణించిన దుమాల నర్సయ్య, మల్లమ్మ, ఫాజుల్‌నగర్‌లో కొండవేణి నర్సయ్య కుటుంబాలను బీఆర్‌ఎస్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి సోమవారం పరామర్శించారు.

పుస్తెమెట్టెలు పంపిణీ

ముస్తాబాద్: మండలంలోని చిప్పలపల్లి గ్రామంలో ఇద్దరు పేద యువతుల పెళ్లిళ్లకు గూడెం గ్రామానికి చెందిన సామాజికవేత్త చిట్నేని వెంకటేశ్వర్‌రావు పుస్తెమెట్టెలను సోమవారం అందించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు..

తంగళ్లపల్లి: మండలంలోని గోపాలరావుపల్లెలో పలువురు లబ్ధిదారులకు సోమవారం కాంగ్రెస్ నాయకులు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మిరాల శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందజేత

సిరిసిల్లటౌన్: జిల్లా కేంద్రానికి చెందిన ఎలగొండ దేవేందర్ సోమవారం దివ్యాంగులకు నిత్యావసర వస్తువులు అందజేశాడు. రెండేళ్లుగా ప్రతినెలా ఇప్పటివరకు 40 మంది దివ్యాంగులకు ఇవ్వడంతో సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి అధ్యక్షుడు బియ్యంకార్ శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

ఎంపీడీవో మృతికి నివాళి


గంభీరావుపేట: గంభీరావుపేట ఎంపీడీవోగా పనిచేసి బుగ్గారం మండలానికి బదిలీపై వెళ్లిన శ్రీనివాస్ రెండురోజుల క్రితం గుండెపోటుతో మృతిచెందారు. ఆయన మృతికి మండల పరిషత్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

అక్రమ బోర్ తవ్వకంపై ఫిర్యాదు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లతిమ్మాపూర్ శివారులో రాచర్లగొల్లపల్లి గ్రామానికి చెందిన రైతు పిట్ల సుదర్శన్, రాచర్లబొప్పాపూర్‌కు చెందిన నాగవేణి రాజయ్య పొలం పక్కన 60మీటర్ల దూరంలో అక్రమంగా బోర్ వేయడంపై సోమవారం రాజయ్య ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

ధర్మసమాజ్ పార్టీ రిలే దీక్షలు

సిరిసిల్లటౌన్: రాష్ట్రంలో ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత విద్య అందించాలని ధర్మసమాజ్ పార్టీ కన్వీనర్ ఎడపెల్లి బాబు డిమాండ్ చేశారు. పార్టీ గతంలో డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచగా..స్పందన లేకపోవడంతో సోమవారం నుంచి జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో రిలేదీక్షలను చేపట్టారు.



బోయినపల్లి: బోయినపల్లిలో పలువురు గ్రామస్థాయి అధికారులు బదిలీ అయి నెలలు గడుస్తున్నా గ్రామపంచాయతీ కార్యాలయంలో గతంలో ఏర్పాటు చేసిన సదరు అధికారుల బోర్డును అలాగే కొనసాగిస్తున్నారు. బదిలీ అయిన అధికారుల పేర్లు తొలగించి వారి స్థానంలో కొత్త అధికారుల పేర్లు రాయించలేదు. పంచాయతీ కార్యదర్శి, హైస్కూల్, పీఎస్ హెచ్‌ఎంలు, లైన్‌మెన్ తదితర అధికారులు బదిలీ అయి నెలలు గడుస్తోంది. అయినా పాత అధికారుల పేర్లు, వారి సెల్ నంబర్లే బోర్డులో దర్శనం ఇస్తున్నాయి. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి, బోయినపల్లి, సెల్ నంబర్: 96660 30065

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

విద్యార్థుల క్షేత్ర పర్యటన



పోలీస్‌స్టేషన్ సందర్శనలో విద్యార్థులు

ఇల్లంతకుంట: మండలంలోని గాలిపెల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించారు. ఎంపీడీవో, పోలీస్‌స్టేషన్‌తదితర కార్యాలయాల్లో అధికారుల విధులను విద్యార్థులకు ఉపాధ్యాయులు తెలియజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బ్రహ్మచారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమాచారం

నేటి నుంచి సీఎం కప్ క్రీడాపోటీలు

కోనరావుపేట/వీర్నపల్లి/బోయినపల్లి: మండలకేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో మంగళవారం నుంచి సీఎం కప్ క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శంకర్‌రెడ్డి తెలిపారు. 10న కబడ్డీ, వాలీబాల్, 11న ఖోఖో, 12న అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తామన్నారు. వీర్నపల్లి మోడల్ స్కూల్‌లో మంగళవారం నుంచి గురువారం వరకు పోటీలు నిర్వహిస్తామని ఎంపీడీవో అబ్దుల్‌వాజిద్ తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ప్రతాప్(99492 50618), చామంతి(85209 87192), సరిత(95505 94739)ను సంప్రదించాలన్నారు. బోయినపల్లి మండలం నర్సింగాపూర్ హైస్కూల్‌లో 10న కబడ్డీ, 11న ఖోఖో, అథ్లెటిక్స్, 12న ఫుట్‌బాల్, యోగా పోటీలు నిర్వహిస్తామని ఎంపీడీవో జయశీల పేర్కొన్నారు.

సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



సిరిసిల్లటౌన్: వేడుకల్లో మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు



వేములవాడఅర్బన్: వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు

సిరిసిల్లటౌన్/ముస్తాబాద్/ఇల్లంతకుంట/ఎల్లారెడ్డిపేట/తంగళ్లపల్లి/వేములవాడ/వేములవాడరూరల్/వేములవాడఅర్బన్/గంభీరావుపేట/బోయినపల్లి: కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ చలువతోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం సోనియాగాంధీ పుట్టిన రోజు వేడుకలను స్థానిక గాంధీచౌక్‌లో ఘనంగా ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణగౌడ్, టీపీసీసీ కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, ఏఎంసీ చైర్మన్ వెల్ముల స్వరూపరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు, మ్యాన ప్రసాద్, గోలి వెంకటరమణ, మహిళా అధ్యక్షురాలు కామునివనిత, ఆడెపు చంద్రకళ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు. ముస్తాబాద్‌లో నిర్వహించిన వేడుకల్లో మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ గుండం నర్సయ్య ఇల్లంతకుంట మండల కేంద్రంలో అధ్యక్షుడు బి.రాఘవరెడ్డి, ఐరెడ్డి మహేందర్‌రెడ్డి, పసుల వెంకటి, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. తంగళ్లపల్లిలో మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. వేములవాడ రూరల్ మండలంలో అధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ రొండి రాజు, బోయినపల్లి మండలకేంద్రంలో అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. గంభీరావుపేట మండలకేంద్రంలో జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు, మండల అధ్యక్షుడు హమీద్ ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. వేములవాడ నందికమాన్ వద్ద మండల అధ్యక్షుడు పిల్లి కనుకయ్య ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. అలాగే ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రైవేట్, ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉన్న రోగులకు, డే కేర్ కేంద్రంలోని వృద్ధులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతు చేపడుతాం

ముస్తాబాద్: మండలంలోని గూడెం-కొండాపూర్ గ్రామాల మధ్య ప్రమాదకరంగా ఉన్న రహదారికి మరమ్మతు చేస్తామని ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ సాంబశివరావు సోమవారం ప్రకటనలో తెలిపారు. 'సాక్షి'లో వాట్సప్ ఫొటో కథనానికి స్పందించారు. వర్షాలకు కొట్టుకుపోయిన రహదారిని బాగు చేసి ప్రమాదాలు జరగకుండా చూస్తామన్నారు.

తాగునీటి బోర్లకు మరమ్మతు

సాక్షి స్పందన

ఇల్లంతకుంట: మండల కేంద్రంలోని పలు వార్డుల్లో మూడు బోర్లు మరమ్మతుకు గురికాగా, సోమవారం 'సాక్షి'లో 'పని చేయని తాగునీటి బోర్లు' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీంతో గ్రామపంచాయతీ అధికారులు స్పందించారు. రెండు బోర్‌లకు మరమ్మతు చేశారు. మరో బోర్ మరమ్మతుకు సన్నాహాలు చేస్తున్నారు.

బీడీ కార్మికులకు చేతినిండా పని కల్పించాలి

ముస్తాబాద్: బీడీ కార్మికులకు చేతినిండా పని కల్పించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మూషం రమేశ్ డిమాండ్ చేశారు. ముస్తాబాద్‌లో బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులతో సోమవారం మాట్లాడారు. ప్యాకర్లకు నెల మొత్తం పనిలేకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్యాకింగ్ కార్మికులకు ఇళ్లు, పెన్షన్ మంజూరు చేయాలన్నారు. నాయకులు సూరం పద్మ, కుర్ర రాకేశ్ ఉన్నారు.

కరాటేతో ఆత్మవిశ్వాసం పెంపు



పతకాలు సాధించిన చిన్నారులు

సిరిసిల్ల/సిరిసిల్లటౌన్: కరాటే శిక్షణతో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని డ్రాగన్ ఫస్ట్ షాటోకెన్ కరాటే అకాడమీ కోచ్ నాగుల కనకయ్య పేర్కొన్నారు. సిరిసిల్ల శివారులోని మినీస్టేడియంలో సోమవారం కరాటే శిక్షణ పొందిన విద్యార్థులకు బెస్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. వేసవి సెలవుల్లో ఎలాంటి ప్రయోజనం ఆశించకుండా విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ మామిడాల సమ్మయ్యను అభినందించారు. ప్రతిభ కనబరిచిన దొంతుల శ్రీనిఖ, వైష్ణవి, సాత్విక, లాస్య ప్రియ, ధరణిలకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డీటీఎఫ్) జిల్లా అధ్యక్షుడు దొంతుల శ్రీహరి, సీనియర్ కరాటే మాస్టర్ మామిడాల సమ్మయ్య, చిన్నారులు పాల్గొన్నారు.

క్రిమినల్ కేసులు పెట్టాలి



ఎస్పైకి ఫిర్యాదు చేస్తున్న నాయకులు

వేములవాడ: వేములవాడ రాజన్న కోడెలను అక్రమంగా తీసుకెళ్లి గోవధశాలకు అమ్ముతున్న వ్యక్తిపై క్రిమినల్ కేసులు పెట్టాలని బీజేపీ నాయకులు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు సంతోష్‌బాబు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల పట్ల నిర్లక్ష్య వైఖరి కనబరుస్తుందన్నారు. రాజన్నకు భక్తుల ద్వారా వచ్చే నిజకోడెలను రైతులకు అంజేస్తామని ఆర్భాటంగా ప్రారంభించగా, ఆదిలోనే అక్రమాలు వెలుగు చూస్తున్నాయన్నారు. వరంగల్ జిల్లా గీసుకొండ మండలం మనుగొండ గ్రామానికి చెందిన మాదాసి రాంబాబు అనే వ్యక్తి అనామకమైన సొసైటీ పేరుతో దాదాపు 60 కోడెలను గోశాల నుంచి తీసుకెళ్లి కబేళాలకు అమ్ముతున్నట్లు స్పష్టమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సదరు వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిన్నింటి హన్మండ్లు, వివేక్‌రెడ్డి, గుడిసె మనోజ్, రేగుల రాజకుమార్, నామాల శేఖర్, బిల్లా కృష్ణ, మైలారం శ్రీనివాస్, జవ్వాజి రాజశేఖర్, రేగుల శ్రీకాంత్, మామిళ్ళ లక్ష్మీరాజం, నేరెళ్ల సాయి, సగ్గు రాహుల్, కోరేపు వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన విజయోత్సవ ర్యాలీ

ముస్తాబాద్/కోనరావుపేట: కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ విజయోత్సవ ర్యాలీని సోమవారం ముస్తాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ చౌరస్తా నుంచి పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ గుండం నర్సయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ అంజన్‌రావు నాయకులు పాల్గొన్నారు. కోనరావుపేట మండలకేంద్రంలో అధ్యక్షుడు షేక్ ఫిరోజ్‌పాషా ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవ సంబరాలు, సోనియాగాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపెల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

టాలెంట్ పరీక్షల్లో రాణించాలి



సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంఈవో కృష్ణహరి

ఎల్లారెడ్డిపేట/ఇల్లంతకుంట: విద్యార్థులు చదువుతో పాటు టాలెంట్ పరీక్షల్లో రాణించాలని ఎంఈవో కృష్ణహరి అన్నారు. ఎల్లారెడ్డిపేట జెడ్పీ పాఠశాలలో బయాలాజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో సోమవారం మండల స్థాయి టాలెంట్ పరీక్ష నిర్వహించారు. ప్రతిభచాటిన విద్యార్థులకు ఎంఈవో మెరిట్ సర్టిఫికెట్లు అందజేశారు. ఫోరం అధ్యక్షుడు తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రంలో బయాలాజికల్ సైన్స్‌కు సంబంధించి మండలస్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఇన్‌చార్జి ఎంఈవో తిరుపతి, హెచ్‌ఎంలు ప్రేమలత, పావని తదితరులు పాల్గొన్నారు.